# వనరులు - సామాగ్రి

1. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అతి ముఖ్యమైన విద్యా సంపదలు?

జ. గ్రంథాలయాలు

2. విద్యార్థులు పాఠ్య పుస్తకాలకు పరిమితం కాకుండా అదనపు పరిజ్ఞానం పొందడానికి ఎంతగానో తోడ్పడేవి?

జ. గ్రంథాలయాలు

3. సాంఘిక అధ్యయనాల ప్రయోగశాల వల్ల విద్యార్థుల్లో ఏ విలువలు పెంపొందుతాయి?

జ. సాంస్కృతిక, సామాజిక

4. సాంఘిక అధ్యయన వస్తు ప్రదర్శనశాల అని దేన్నంటారు?

జ. మ్యూజియం

5. మ్యూజ్ అంటే అర్థం?

జ. విద్యా దేవత ఆలయం

6. గత, ప్రస్తుత కాలానికి సంబంధించిన సహజమైన వస్తువులను సేకరించి జ్ఞాన సముపార్జన కోసం భద్రపరచి, ప్రదర్శనకు ఒక చోట ఉంచడాన్ని ఏమంటారు?

జ. ప్రదర్శనశాల

7. మన సమాజానికి ప్రతిరూపాలు?

జ. సామాజిక వనరులు

8. కొందరు మనుషులు ఒకచోట కలిసి ఉంటే దాన్ని ఏమంటారు?

జ. గుంపు లేదా సమూహం

9. కొన్ని సమూహాలు ఒకచోట కలిసి ఉంటే దాన్నేమంటారు?

జ. సమాజం

10. సమాజానికి సహాయం చేయడానికి చేపట్టే కలాపాలను ఏమంటారు?

జ. సమజా సేవా కార్యక్రమాలు

11. ‘‘విద్యా విధానం అంతా ఉపాధ్యాయుని చుట్టూ పరిభ్రమిస్తుంది’’ అని చెప్పిన ప్రొఫెసర్?

జ. బైనింగ్

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు

12. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునికి 10 సామర్థ్యాలు, 5 విషయాల పట్ల అంకితభావం, 5 విషయాల్లో నిష్పాదన అవసరం అని తెల్పింది?

జ. జాతీయ ఉపాధ్యాయ విద్యా సంస్థ

13. మంచి ఉపాధ్యాయులకు ముఖ్యంగా 4 లక్షణాలు తప్పనిసరి అని భావించినవారు?

జ. కె.ఎఫ్. నారాయణన్

14. ఏ నాలుగు లక్షణాలను A, B, C, D of a good teacher అంటారు?

జ. A - Accessibility (అందుబాటు)

B - Brilliance (ప్రజ్ఞ)

C - Communicative Skills (భావ ప్రసార నైపుణ్యాలు)

D - Devotion to Duty (కర్తవ్య నిష్ఠ)

15. ''యువత విద్యా వ్యవస్థ దాని కేంద్ర బిందువైన ఉపాధ్యాయుని చుట్టే పరిభ్రమిస్తుంది'' అని చెప్పినవారు?

జ. ఆచార్య లైనింగ్

16. ''నేను నా విద్యార్థులకు బోధించను ఐతే వారి అధ్యయనానికి పరిస్థితులు కల్పిస్తాను'' అని చెప్పినవారు?

జ. ఐన్‌స్టీన్

17. ''భారతదేశ భవిష్యత్ పాఠశాల తరగతి గదుల్లో తీర్చిదిద్దబడుతుంది'' అని చెప్పింది?

జ. కొఠారి కమిషన్

18. ''గుణాత్మకమైన విద్య ద్వారా దేశాభివృద్ధి చెందడానికి ప్రభావితం చేసే అంశాలన్నింటిలోను, ఉపాధ్యాయుల గుణం, సామర్థ్యం, ప్రవర్తన నిస్సందేహంగా ప్రాముఖ్యమైనవి'' అని చెప్పింది?

జ. కొఠారి కమిషన్

## మూల్యాంకనం

1. 'విద్యా లక్ష్యాలు ఎంత వరకు సాధించడం జరిగిందో తెలుసుకొనే విధానమే మూల్యాంకనం?

జ. రాల్ఫ్ టైలర్ (1950) నిర్వచనం

2. విద్యా విజ్ఞాన సర్వస్వాన్ని అనుసరించి కొన్ని ఎన్నుకొనే లక్ష్యాల ఆధారంగా ఏ మేరకు యోగ్యత సంపాదించడం జరిగిందో తెల్పేది?

జ. మూల్యాంకనం

3. యోగ్యతను మదింపు చేయడం ద్వారా చెప్పే తీర్పే మూల్యాంకనం అని అన్నవారు?

జ. స్క్రైవన్ (1967)

4. లక్ష్యం ఎంత మేరకు సాధించడమైంది? తరగతి గదిలో సమకూర్చిన అభ్యసన అనుభవాల పటిష్టత తీరును ఏ మేరకు తెలిపారు? విద్యా గమ్యాలు ఎంత ఉత్తమ స్థాయిలో సాధించారు అనే వాటిని నిర్ధారించే విధానమే మూల్యాంకనం అని చెప్పినవారు?

జ. జాతీయ విద్య, పరిశోధన సంస్థ (1963) NCERT

5. ''నిర్ణయాలను తీసుకోవడానికి అవసరమైన సమాచారాన్ని అందించేదే మూల్యాంకనం'' అని తెల్పినవారు?

జ. స్టఫ్ బీం (1971)

6. మూల్యాంకన రంగంలో ప్రత్యేకంగా పరిశోధనలు చేసినవారు?

జ. బెంజిమన్ ఎస్. బ్లూం, అతని అనుచరులు

7. విద్యార్థులు పూర్తిగా అవగాహన చేసుకోవడానికి, విద్యా విషయక, వృత్తిపరమైన, వ్యక్తిగతమైన విషయాల్లో సలహాలను ఇవ్వడానికి ఉపయోగపడేది?

జ. మూల్యాంకనం

8. విద్యార్థుల ప్రగతి గురించి సమగ్ర రూపాన్ని రూపొందించడానికి ఉపయోగపడేది?

జ. మూల్యాంకనం

9. విషయ సమూపార్జనకు లేదా ఏదో ఒక అంశానికి ప్రాముఖ్యం ఇచ్చేది?

జ. మాపనం

10. విద్యార్థి మూర్తిమత్వ అంశాలను తెలుసుకోవడంలో తోడ్పడేది?

జ. మాపనం

11. జ్ఞానం, నైపుణ్యాలు మాత్రమే మాపనం చేసేవి?

జ. పరీక్షలు

12. జ్ఞానం, అవగాహన, అనువర్తనం, నైపుణ్యం, అభివృద్ధి, అభిరుచి, వైఖరి అన్నింటిని ఏ మాపనం నిర్ధారణ చేస్తుంది?

జ. మూల్యాంకనం

13. నిరంతర ప్రక్రియ?

జ. మూల్యాంకనం

14. గుణాత్మకం, పరిమాణాత్మకం అయినది?

జ. మూల్యాంకనం

15. పరిమాణాత్మక విషయాలకు దేనిలో ప్రాధాన్యం ఉంటుంది?

జ. మాపనం

16. విద్యా ప్రక్రియలో అంతర్భాగం?

జ. మూల్యాంకనం

17. విద్యార్థికి సంబంధించిన ఏ విషయానికైనా తగిన స్థాయిని నిర్ణయించే సంఖ్యా విలువను ఏమంటారు?

జ. మాపనం

18. నికషలను ఉపయోగించి, సంఖ్యల రూపంగా తగిన విధానాన్ని అనుసరించి మాపనం చేసిన తర్వాత ఆ సంఖ్య ఆధారంగా ఒక నిర్ణయాన్ని తెలపడాన్ని ఏమంటారు?

జ. మూల్యాంకనం

19. మూల్యాంకనం ఎన్ని రకాలు?

జ. 3.

1) నిర్మాణాత్మక మూల్యాంకనం 2) సమగ్ర మూల్యాంకనం 3)లోపవిధాన మూల్యాంకనం

20. బోధనాభ్యసన ప్రక్రియ జరుగుతున్నప్పుడు చేసే మూల్యాంకనం?

జ. నిర్మాణాత్మక మూల్యాంకనం

21. నిర్దేశిత బోధనాభ్యసన ప్రక్రియ లేదా కార్యక్రమం పూర్తయిన తర్వాత చేసే మూల్యాంకనం?

జ. సమగ్ర మూల్యాంకనం

22. ఓ పాఠం లేదా తరగతి బోధనాభ్యసన ప్రక్రియ ప్రారంభించే ముందు చేసే మూల్యాంకనం?

జ. లోపనిదాన మూల్యాంకనం

23. మూల్యాంకన సాధన పరీక్షలు ఎన్ని రకాలు?

జ. మూల్యాంకన సాధన పరీక్షలు 3 రకాలు.

1) మౌఖిక పరీక్షలు 2) రాత పరీక్షలు 3) ప్రయోగాత్మక పరీక్షలు

24. పరిమితమైన లక్ష్యాలను పరీక్షించడానికి తక్కువ కాల పరిమితి ఉన్నప్పుడు అనే ప్రశ్నలు, విషయ తంత్ర ప్రశ్నలు ఇచ్చేటప్పుడు వేటిని ఉపయోగిస్తారు?

జ. నికషలను

25. అనేక లక్ష్యాలను పరీక్షించడానికి ఎక్కువ కాలం వినియోగించగల్గినప్పుడు ఉపయోగించేవి?

జ. పరీక్షలు

26. విద్యార్థులకు నూతన పాఠ్యాంశాన్ని బోధించడానికి, వారి పూర్వ జ్ఞానాన్ని పరీక్షించే సమయంలోను, పాఠ్యాంశాన్ని అవగాహన చేసుకోవడంలోను ఉపయోగపడే పరీక్షలు?

జ. మౌఖిక పరీక్షలు

27. రాత పరీక్షలు ఎన్ని రకాలు?

జ. రాత పరీక్షలు రెండు రకాలు. 1) వ్యాసరూప పరీక్షలు 2) విషయతంత్ర పరీక్షలు

28. ప్రాచీన కాలం నుంచి ఉపయోగంలో ఉన్నవి, పరీక్షా విధానంలో ప్రాముఖ్యమైన స్థానాన్ని వహించేవి?

జ. వ్యాసరూప పరీక్షలు

29. విషయతంత్ర పరీక్షలకు మరో పేరు?

జ. కొత్త రకపు పరీక్షలు

30. పరీక్షా విధానంలో క్రమక్రమంగా 15 నుంచి 40 శాతం వరకు విషయతంత్ర ప్రశ్నలను ప్రవేశపెట్టాల్సిందిగా సూచించింది?

జ. మొదలియార్ కమిషన్

31. 1953లో చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ బి.ఎస్. బ్లూమ్ ఏ పరీక్షలను మన దేశంలో ప్రవేశపెట్టాలని సూచించాడు?

జ. విషయతంత్ర పరీక్షలు

32. విద్యా బోధనలో విద్యార్థులను అవగాహన చేసుకోవడానికి ఎక్కువ ఉపయోగపడేవి?

జ. పరిశీలనాధార మూల్యాంకన సాధనాలు

33. ఒక వ్యక్తితో ముఖాముఖి మాట్లాడటం వల్ల సమాచారాన్ని రాబట్టే విధానాన్ని ఏమంటారు?

జ. ఇంటర్వ్యూ

34. విద్యార్థి భావావేశాలను ఏ పద్ధతి ద్వారా పరిశీలించొచ్చు?

జ. ఇంటర్వ్యూ (లేదా) పరిపృచ్ఛ

35. వ్యక్తుల సర్దుబాటు కోసం సహాయపడేదాన్ని ఏమంటారు?

జ. ట్రీట్‌మెంట్ ఇంటర్వ్యూ

36. వ్యక్తి ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలను వర్ణించిన రాత పత్రం?

జ. ఏనక్డోటల్ రికార్డులు

37. ఉపాధ్యాయుడు విద్యార్థి జీవితానికి సంబంధించిన అర్థవంతమైన సంఘటనలను యదార్థంగా వర్ణించి, రాసిన పట్టికను ఏమంటారు?

జ. ఏనక్డోటల్ రికార్డులు

38. ఓ లక్షణం ఉనికిని తెలుసుకోవడానికి ఉపయోగించే పట్టిక ?

జ. పరిశీలన పట్టికలు లేదా చెక్‌లిస్ట్‌లు

39. వేటి ద్వారా అభ్యసనా కృత్యాలను మూల్యాంకనం చేయొచ్చు?

జ. పరిశీలనా పట్టికలు/చెక్‌లిస్ట్‌లు

40. చెక్‌లిస్ట్‌ల ద్వారా లక్షణాల ఉనికిని పరిశీలించగలిగితే ఆ లక్షణాల ప్రమాణాన్ని వేటి ద్వారా అంచనా వేయొచ్చు?

జ. రేటింగ్ స్కేలు (లేదా) అంచనా మాపని

41. ఏ మాపనుల ఆధారంగా మూర్తిమత్వ లక్షణాలైన విద్యార్థిలోని సహకారం, చాకచక్యం, సమయ స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు మొదలైనవి మూల్యాంకనం చేయొచ్చు?

జ. రేటింగ్ స్కేలు లేదా అంచనా మాపని

42. కరికులం రచించడానికి, పాఠశాల పరిపాలనాభివృద్ధికి ఉపయోగపడేవి?

జ. రేటింగ్ స్కేలు

43. రేటింగ్ స్కేల్ ఎన్ని రకాలు?

జ. 1) వర్ణనాత్మక రేటింగ్ స్కేలు 2) గ్రాఫిక్ రేటింగ్ స్కేలు

3) రాంకు ఆర్డర్ రేటింగ్ స్కేలు 4) సంఖ్యాత్మక రేటింగ్ స్కేలు

SAKSHI

44. వ్యక్తుల వైఖరి, అభిరుచి, అభిప్రాయాల గురించి సమాచారాన్ని ఎలా సేకరించొచ్చు?

జ. ప్రశ్నావళి ద్వారా

45. ప్రధాన భావనలతో ఏకీకరణం చేసిన ప్రణాళికా బద్ధమైన పాఠ్య భాగాన్ని ఏమంటారు?

జ. యూనిట్

46. బోధన పద్ధతుల మూల్యాంకనం చేసుకోవడానికి ఉపాధ్యాయునికి సహాయపడేది?

జ. యూనిట్ నికష

47. యూనిట్ నికషలోని లక్ష్యాలను, విషయాన్ని కలిపి చూపించే పట్టికను ఏమంటారు?

జ. బ్లూప్రింట్

48. లక్ష్యభావ ప్రాముఖ్య పట్టిక, విషయభావ ప్రాముఖ్య పట్టిక, ప్రశ్నలభావ ప్రాముఖ్య పట్టికలను కలిపి తయారుచేసిన సమ్మేళన పట్టికను ఏమంటారు?

జ. బ్లూప్రింట్

49. నికష యదార్థ స్వరూపం, బ్లూప్రింట్‌లోని వివరాలు సరిగా ఉందీ లేనిదీ ఏ పట్టిక తెలుపుతుంది?

జ. ప్రశ్నల వారీ విశ్లేషణ

50. విషయతంత్ర ప్రశ్నల ద్వారా ప్రశ్నాపత్రాలను తయారుచేసిన నికషలను ఏమంటారు?

జ. సాధన నికషలు

51. విద్యా విషయాల్లో ఆశించిన లక్ష్యాలను సాధించడంలోని లోపాలను కనుక్కోవడానికి ప్రత్యేక పద్ధతిలో తయారుచేసిన నికషలను ఏమంటారు?

జ. లోప నిర్ధారణ నికషలు

52. ఓ నైపుణ్యాన్ని సాధించడంలో లేదా సంపాదించడంలో వెనుకబడినతనం లేదా ప్రతిబంధకానికి గల కారణాన్ని కనుక్కోవడానికి వినియోగించే నికషలు లోపనిర్ధారణ నికషలు అని చెప్పింది?

జ. థారన్‌డైక్, హేగన్

53. ఒక అంశంలో గల ప్రావీణ్యతలన్నింటిలోనూ అభివృద్ధి సాధించడానికి ఉపయోగపడేది?

జ. సాధన నికష

54. ఒక నికష ఏ విషయాన్ని పరీక్షించడానికి తయారుచేయడం జరిగిందో అదే విషయాన్ని సరిగా పరీక్షించినట్లైతే ఆ నికషకు ఏమి ఉన్నట్లు?

జ. సప్రమాణత

55. ఒక నికషను అనేక పర్యాయాలు విద్యార్థులకు నిర్వహించడం వల్ల ఒక ఫలితం ఇస్తే ఆ నికషకు ఏం ఉన్నట్లు?

జ. విశ్వసనీయత

56. విద్యార్థులకు నికషను నిర్వహించిన తర్వాత ఆ నికషను ఒక వ్యక్తి భిన్న సమయాల్లో గాని, భిన్న వ్యక్తులు అనేక పర్యాయాలు గాని ఆ నికషను సరిదిద్దినా ఫలితాలు ఒకే విధంగా ఉంటే ఆ నికషకు ఏమి ఉన్నట్లు?

జ. వస్త్వాశ్రయత

57. పరీక్షాంశ విచక్షణా శక్తిని ఏ పద్ధతుల ద్వారా నిర్ణయిస్తారు?

జ. అంశ విశ్లేషణ

58. ఆచరణాత్మకతను నిర్ణయించే అంశాలు?

జ. నిర్వహణా సౌలభ్యం, సరిదిద్దడంలో సౌలభ్యం, వ్యాఖ్యాన సౌలభ్యం, పొదుపు

59. 1953 చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఏ విద్యావేత్త విషయతంత్ర పరీక్షలను ప్రారంభించాలని సూచించారు?

జ. డా. బి.ఎస్. బ్లూమ్

60. 15 నుంచి 40 శాతం విషయతంత్ర ప్రశ్నలు పెట్టాల్సిందిగా సూచించిన కమిషన్?

జ. మొదలియార్ కమిషన్

61. విషయతంత్ర పరీక్షల రకాలు?

జ. విషయతంత్ర పరీక్షల రకాలు ఐదు.

1) బహుళైచ్ఛిక ప్రశ్నలు
2) పూరించే ప్రశ్నలు
3) సత్యాసత్య ప్రశ్నలు
4) జతపర్చడం
5) లఘు సమధానాలు